నేరాల నియంత్రణకు కృషి

● కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు



శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం కృషిచేసి ప్రజల ధన, ప్రమాణాలను రక్షించేందుకు సిద్ధంగా ఉన్నాం. కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు సిబ్బందితో కలిసి నిరంతరం కృషిచేస్తున్నాం. రాత్రి సమయంలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి కాలనీకి గస్తీ నిర్వహిస్తున్నాం. ఫ్రెండ్లీ పోలీస్‌తో ప్రజలతో స్నేహభావంతో మెలుగుతూ నేరాల నియంత్రణకు కృషి చేస్తున్నాం. బుధవారం కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

- హైదర్‌నగర్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి)

శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలు?

పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నాం. రాత్రి సమయాల్లో నేరాలను అరికట్టేందుకు మొబైల్ గస్తీలు, పెట్రోలింగ్ వ్యవస్థను బలోపేతం చేశాం. నేర నియంత్రణ కోసం బ్లూకోర్టు పోలీసుల సహకారంతో నేరాల నియంత్రణ చేస్తున్నాం.

సీసీ కెమెరాల ఏర్పాటు ఎలా ఉన్నది?

పీఎస్ పరిధిలోని కాలనీల్లో ప్రధాన, అంతర్గత రోడ్లు, కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని పర్యవేక్షిస్తున్నాం. ప్రత్యేక సిబ్బందితో సీసీ కెమెరాల నిర్వహణ, ఎప్పటికప్పుడు మానటరింగ్ చేస్తున్నాం. ఆయా ప్రధాన కూడళ్లలో అధునాతనమైన సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. కొన్ని సీసీ కెమెరాలు సాంకేతిక పరమైన లోపాలతో పనిచేయడం లేదు. వాటికి మరమ్మతులు చేస్తున్నాం. దీనిపై కాలనీ అసోసియేషన్‌లతో సమావేశాలు నిర్వహించి సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాధాన్యతను వివరించి ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహిస్తున్నాం.

సైబర్‌క్రైం జరిగితే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారా?

సైబర్ క్రైం జరిగితే చట్టప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేస్తాం. 50 వేలలోపు అయితే పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వస్తుంది. కేసులు నమోదు చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థలో మీ పాత్ర?

ప్రజలతో మమేకమై ముందుకెళ్తున్నాం. పండుగలు, వేడుకలు జరిగే సమయంలో ప్రజలకు అవగాహన కల్పించి, డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన పూర్తి సహకారం అందిస్తున్నాం. సైబర్‌క్రైం తదితర విషయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ప్రజల సహకారం ఉంటే నేరాలకు అడ్డుకట్ట వేయొచ్చు.

శభాష్ పోలీస్



బాలానగర్ పోలీసులను అభినందిస్తున్న డీసీపీ సురేష్‌కుమార్

బాలానగర్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): తెలంగాణ పోలీసులు అంటే ఫ్రెండ్లీ పోలీసింగ్ అని నిరూపిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ దోషులను పట్టుకుని చట్టానికి అప్పగిస్తున్న బాలానగర్ పోలీసులను డీసీపీ సురేశ్‌కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. బాలానగర్ సీఐ టి. నర్సింహరాజు, డీఐ నాగిరెడ్డి నేతృత్వంలో తమ విధులను సక్రమంగా నిర్వహించి దోషులను పట్టుకోవడంలో ప్రతిభను కనబరచిన హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, కానిస్టేబుల్ కృష్ణయ్య, హోంగార్డు యాదప్పను డీసీపీ ప్రత్యేకంగా అభినందించి నగదు పురస్కారం, ప్రశంశాపత్రం అందజేశారు.

'ఓటీఎస్‌ను సద్వినియోగం చేసుకోండి'

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): నల్లా బకాయి నీటి బిల్లులను చెల్లిచేందుకు జలమండలి ఓటీఎస్ (వన్‌టైం సెటిల్‌మెంట్)ను ఈనెల ఆఖరి వరకు పొడిగించిందని కూకట్‌పల్లి జలమండలి జీఎం అంబటి ప్రభాకరరావు ఓ ప్రకటనలో తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అసలు చెల్లిస్తే ఆలస్య రుసుం, వడ్డీ రాయితీ ఇస్తామన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో కూడా బిల్లులు చెల్లించవచ్చు. ఏమైనా సందేహాలు ఉంటే సమీపంలోని జలమండలి మేనేజర్/డీజీఎం లేదా విశ్వనాథ్ థియేటర్ వెనకాల ఉన్న జీఎం కార్యాలయంలో సంప్రదిస్తే సందేహాలను నివృత్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. వివరాలకు 155313ను సంప్రదించొచ్చు.

పీఎం విశ్వకర్మ యోజన రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

● బీసీ సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఆశన్న



సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమశాఖ ఉపసంచాలకులు ఆశన్న

హైదరాబాద్ సిటీ, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): స్వయం ఉపాధి ప్రాతిపాదికన అసంఘటిత రంగంలో చేతులు, పనిముట్లతో పనిచేసేవారు ప్రధానమంత్రి విశ్వకర్మయోజన కింద ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని బీసీ సంక్షేమశాఖ ఉపసంచాలకులు జి.ఆశన్న తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బీసీ కులసంఘాలు, ఎన్జీఓలతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆశన్న మాట్లాడుతూ కులవృత్తిదారులు, చేతివృత్తిదారులు, పనిముట్ల వృత్తిదారుల నుంచి కేంద్ర ప్రభుత్వం పీఎం విశ్వకర్మ యోజన పథకం కింద ఆర్థిక సాయం అందించేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు కోరుతుందని తెలిపారు. ఈ పథకం కింద లక్ష రుణం ఐదు శాతం వడ్డీపై ఇస్తుందని, దరఖాస్తు చేసుకున్న వారికి శిక్షణివ్వడం, ఆ సమయంలో స్టయిఫండ్‌తో పాటు సర్టిఫికెట్ ప్రదానం చేస్తామని తెలిపారు. లక్ష రూపాయల రుణం 18 నెలల్లో తిరిగి చెల్లించిన వారికి మళ్లీ రూ.2లక్షల రుణమిస్తామని తెలిపారు. దరఖాస్తుదారుడు చేతివృత్తులు, పనిముట్లతో పని చేస్తూ కుటుంబ సాంప్రదాయ పద్ధతులలో నిమగ్నమైన హస్త కళాకారులు, వృత్తి కళాకారులు పీఎం విశ్వకర్మ పథకానికి అర్హులని, రిజిస్ట్రేషన్ చేసుకునే నాటికి లబ్ధిదారుల వయస్సు కనీసం 18 సంవత్సరాలు ఉండాలని వివరించారు. ఈ పథకం కింద కుటుంబంలో ఒకరికి మాత్రమే రిజిస్ట్రేషన్ పరిమితమని, అర్హత కలిగిన కుల వృత్తులవారు కామన్ సర్వీస్ సెంటర్‌కు వెళ్లి https://pmvishwakarma.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సర్వే ఆఫీసర్ వి.శ్రీరామ్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఇలియజ్ అహ్మద్, జిల్లా సహాయ అభివృద్ధి అధికారులు టీ.నరసింహులు, డి కృష్ణమాచారి వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు కుచ్చుటోపి

● విదేశాల్లో ఉద్యోగాలంటూ మోసం
● ఒక్కొక్కరి వద్ద రూ. 2లక్షల నుంచి 5 లక్షలు వసూలు
● పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరిట నిరుద్యోగులను మోసానికి గురిచేసిన ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జయనగర్‌లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితులు వినోద్ కుటుంబీకుల వివరాల ప్రకారం.. ఐటీ కంపెనీలకు సంబంధించి ట్రైనింగ్ ఇవ్వడంతో పాటు విదేశాల్లో లక్షలలో ప్యాకేజీతో పలు కంపెనీల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ గంగరాజు అనే వ్యక్తి పదుల సంఖ్యలో నిరుద్యోగులను నమ్మించి ఒక్కొక్కరి దగ్గర రూ. 2 లక్షలు నుంచి 5 లక్షలు వరకు వసూలు చేశాడు. విదేశాల్లో లక్షలాది రూపాయలు జీతాలు వస్తాయని నమ్మబలికి ట్రైనింగ్ అంటూ ముందుగానే డబ్బులు తీసుకోవడం రెండు సంవత్సరాలుగా ఇదే పని చేస్తూ కోట్ల రూపాయలు సంపాదించినట్లు సమాచారం. డబ్బులు తీసుకొని రెండేళ్లు పూర్తయినా ఉద్యోగాలివ్వకపోవడంతో మోసపోయామని తెలుసుకున్న బాధితులు డబ్బులు తిరిగి ఇవ్వాల్సింది గా వైజాగ్ నుంచి వచ్చిన బాధితుడు వినోద్.. అతని అక్క బుధవారం గంగరాజు ఇంటి ముం దు ఆందోళనకు దిగారు.

● అయితే ఇప్పటికే ఓ మహిళ అదే అపార్ట్‌మెంట్‌లో అద్దెకుంటూ రెండు లక్షలు ఇచ్చి మోసపోవడంతో గత నెల ఐదున కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాంతో సదరు వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదు అయినట్లు తెలిసింది. పోలీసులు మాత్రం అతడిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. కూకట్‌పల్లి పోలీసులు మాత్రం ఓ అదా.. పాత కేసు కదా.. ఇప్పుడు కొత్తది ఏం కాదంటూ కొట్టేయడం గమనార్హం. ఉద్యోగం లేని వారికి కొత్త ఉద్యోగం.. ఉద్యోగాలు చేస్తున్న వారికి విదేశాల్లో ఉద్యోగం అంటే మంచి వేతనం వస్తుందని నమ్మించడంతో వందలాదిమంది నిరుద్యోగులు గంగరాజు చేతిలో మోసపోయినట్లు సమాచారం.

బాలుడిపై లైంగిక దాడికి యత్నం

● యువకుడికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన స్థానికులు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ఐదేళ్ల బాలుడిపై ఓ వ్యక్తి లైంగిక దాడికి యత్నించాడని స్థానికులు అతడికి దేహశుద్ధి చేసి కూకట్‌పల్లి పోలీసులకు అప్పగించారు. కలకత్తా నుంచి వచ్చిన ఓ కార్మికుడి కుమారుడు (5)ను వారం రోజులుగా పండ్లు అమ్ముకునే బీదర్‌కు చెందిన సైలాని బాబా(35) పండ్లు ఇస్తూ మచ్చిక చేసుకున్నాడు. మంగళవారం ఉదయం బాత్‌రూంలోకి తీసుకెళ్లి బాలుడిపై లైంగిక దాడికి యత్నించడంతో పిల్లవాడు అరుపులు విని స్థానికులు అప్రమత్తం అయ్యాయి. పారిపోతున్న పండ్లు అమ్మే వ్యక్తిని పట్టుకొని చితకబాదారు. సమాచారం అందుకున్న పోలీసులు పెట్రోలింగ్ వాహనంలో ఎక్కించుకొని స్టేషన్‌కు తీసుకెళ్లారు. బాలుడి తల్లి మాట్లాడుతూ.. తనకుమారుడి నోరును అదుముపట్టి కేకలు వేస్తే చంపేస్తానని కత్తితో బెదిరించి చిత్రహింసలకు గురిచేయడంతో భయపడుతూ చెప్పాడని ఆమె పోలీసులకు చెప్పింది. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని ఆమె కోరారు. బాలుడి తల్లి దండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

వైన్ షాపుపై ఎక్సైజ్ సీఐకి ఫిర్యాదు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): బాలాజీనగర్ డివిజన్ ముష్కిపేట్‌లోని శ్రీ క్రిష్ణ వైన్ షాపుపై బుధవారం మూసాపేట్ నవయువక అసోసియేషన్ అధ్యక్షుడు తూము నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో బాలానగర్ ఎక్సైజ్ సీఐ జీవన్ కిరణ్‌కు ఫిర్యాదు చేశారు. మద్యం దుకాణం ఇటీవల సమీపంలో రెండు, మూడు చోట్ల సిట్టింగ్ ఏర్పాటు చేయడంతో పరిసర ప్రాంతాల్లో నివాసం ఉండే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న సదరు దుకాణం నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరారు. బహిరంగంగానే మద్యం తాగుతూ, ఎక్కడ పడితే అక్కడ మూత్ర విసర్జన చేయడంతో ఆ మార్గంలో రాకపోకలతో పాటు చీకటి పడింది అంటే భయంతో మహిళలు బయటకు రాలేని పరిస్థితి నెలకొందన్నారు. తక్షణమే పర్మిట్ రూమ్‌లు తొలగించాలని లేని పక్షంలో ఆందోళనకు దిగుతామని ఎక్సైజ్ సీఐకి తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



అల్లాపూర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యమైంది. ఎస్ఐ దేవరాజ్ తెలిపిన వివరాల ప్రకారం... భాగ్యనగర్ సొసైటీ సర్వే నెం.1007లో గుర్తు తెలియని వ్యక్తి శవం ఉందని తమకు డయల్ 100 ద్వారా సమాచారం అందడంతో అక్కడకు వెళ్లి చూడగా మృతదేహం లభ్యమైందని పెట్రోలింగ్ సిబ్బంది తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గృహిణి ఆత్మహత్య

బాలానగర్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో ఓ గృహిణి ఆత్మహత్య చేసుకుంది. బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధి వినాయకనగర్‌లో బుధవారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మోతిగోన్య ఉమాపతి, భార్య దేవి, ఇద్దరు పిల్లలతో కలిసి నివాసముంటున్నారు. భార్యాభర్తల మధ్య మనస్పర్థాలు తలెత్తి గొడవపడేవారు. ఈక్రమంలో దేవి అప్పుడప్పుడు మద్యం తాగేది. మంగళవారం రాత్రి భార్యాభర్త వాదులాడుకొని వేర్వేరు గదుల్లో పడుకున్నారు. బుధవారం ఉదయం 9 దాటినా భార్య తలుపు తీయకపోవడంతో తలుపు బద్దలు కొట్టి చూసే సరికి దేవి ఫ్యానుకు వేలాడుతూ కనిపించింది. సమాచారం అందుకున్న బాలానగర్ పోలీసులు క్లూస్ టీంను పిలిపించి ఆధారాలు సేకరించారు. భర్త ఉమాపతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

1400 కిలోల అల్లం వెల్లుల్లి మిశ్రమం సీజ్

● 50 కిలోల సింథటిక్ రంగులు కూడా
● ఆనంద్‌బాగ్‌లో హోటల్, బేకరీలో తనిఖీలు



అధికారులు సీజ్ చేసిన అల్లం వెల్లుల్లి మిశ్రమం

హైదరాబాద్ సిటీ, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): మహానగరంలో కల్తీ అల్లం వెల్లుల్లి మిశ్రమం తయారీ జోరుగా సాగుతోంది. పరిమిత స్థాయిలో అల్లం, వెల్లుల్లి వాడుతూ.. సింథటిక్ రంగులు, సిట్రిక్ యాసిడ్, ఇతరత్రా పదార్థాలు మిశ్రమంలో కలుపుతున్నారు. కాటేదాన్‌లో తెలంగాణ కమిషనర్ ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీలు నిర్వహించింది. అక్కడి ఎస్‌కేఆర్ ఫుడ్ ప్రొడక్ట్స్ సంస్థలో 1000కిలోలు, ఉమాని ఫుడ్స్ ఇంటర్నేషనల్‌లోనూ 400 కిలో ప్యాకేజ్డ్ కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్, రంగు వచ్చేలా ఈ మిశ్రమంలో కలిపేందుకు ఉంచిన 50 కిలోల సింథటిక్(టాట్రజైన్) రంగులనూ స్వాధీనం చేసుకున్నారు. మిశ్రమం తయారు చేస్తోన్న కేంద్రాల్లో పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని, గ్రైండింగ్, వాష్ ఏరియా వద్ద నీటి నిల్వలు, తయారీ, స్టోరేజ్‌లో కనీస ప్రమాణాలు పాటించడం లేదని గుర్తించారు. నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపిన అధికారులు.. రెండు తయారీ కేంద్రాలను సీజ్ చేశారు. అనుమతులు రద్దు చేవామని, చట్ట ప్రకారం తదుపరి చర్యలుంటాయని పేర్కొన్నారు. ఎలాంటి బోర్డులు లేకుం డా అల్లంవెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తోన్న సంస్థ.. ప్లాస్టిక్ డబ్బాల్లో ప్యాక్ చేసి విక్రయిస్తున్నాయి.

ఆనంద్‌బాగ్‌లో...

జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఆధ్వర్యంలో బుధవారం ఆనంద్‌బాగ్‌లోని మురుగన్ హోటల్, కాకతీయనగర్‌లోని శ్రీ తిరుమల బేకరీలో జీహెచ్ఎంసీ అధికారులు తనిఖీ చేశారు. హోటల్, బేకరీలో అపరిశుభ్ర వాతావరణం ఉందని గుర్తించి.. జీహెచ్ఎంసీ యాక్ట్ 1955 ప్రకారం ట్రయల్ కేసులు నమోదు చేశారు.

ఫార్మారంగానికి మంచి భవిష్యత్తు

● డిపార్ట్‌మెంట్ ఆఫ్‌ఫార్మాస్యూటికల్ కార్యదర్శి అరుణీష్ చావ



విద్యార్థులకు గోల్డ్‌మెడల్, పీజీ, డిగ్రీ పట్టాలను అందజేస్తున్న డా. అరుణీష్ చావ, అతిథులు

బాలానగర్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ఫార్మరంగానికి రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ కార్యదర్శి డా. అరుణిష్ అన్నారు. బాలానగర్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(నైపర్)లో బుధవారం 12వ స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ కార్యదర్శి డా. అరుణిష్ చావ ముఖ్య అతిథిగా హాజరై ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫార్మ రంగంలో పట్టాలు పొందిన విద్యార్థులు నూతన ఔషధాల తయారీపై దృష్టిపెట్టాలని సూచించారు. ఫార్మరంగానికి ఉన్న ప్రత్యేకత, అవకాశాలను నైపర్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ ఛైర్మన్, లారాస్ ల్యాబ్స్ సీఈవో డా. సత్యనారాయణ చావ విద్యార్థులకు వివరించారు. అనంతరం నైపర్‌మెడికల్ కెమిస్ట్రీలో ప్రతిభను కనబరచిన దుర్గంరాణి, ఠాకూర్ వాణిశ్రీ, ఫార్మస్యూటికల్ అనాలసిస్‌లో బోనే వైశాలి ఆనందరావు, ఫార్మకాలజీ, టాక్సికాలజీలో లిజో మణికి, రెగ్యులేటరీటాక్సికాలోజీలో రశా శుక్లతో పాటు మరిన్ని రంగాల్లో గోల్డుమెడల్ సాధించిన ప్రతిభా వంతులకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం నైపర్ డైరెక్టర్ శైలేంద్ర షరాఫ్ నైపర్ యాన్యువల్ రిపోర్టును వెల్లడించారు. కార్యక్రమంలో నైపర్ ప్రొఫెసర్ , డీన్ నందూరి శ్రీనివాస్, నైపర్ రిజిస్ట్రార్ డా. బి.లక్ష్మి విద్యార్థులు విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



ప్రహరీ, గేట్ల పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ఏడోఫేజ్‌లో బ్రాహ్మణ సంఘం భవనం, దోబీఘాట్ ప్రహరీ, గేట్ల పనులను కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. త్వరగా పనులు పూర్తిచేయాలని డీఈ, డీఈఈ, ఏఈలను ఆదేశించారు. అనంతరం కైత్లాపూర్‌లో హౌసింగ్‌బోర్డు స్థలాల చుట్టూ ప్రహరీవల్ల స్థానికులకు ఇబ్బదులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు.

ఇతర వర్సిటీలకు స్థలం కేటాయించొద్దు



వర్సిటీలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డా.బీఆర్ అంబేడ్కర్ వర్సిటీ ఉద్యోగులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): డా.బీఆర్ అంబేడ్కర్ వర్సిటీలో ఇతర యూనివర్సిటీలకు స్థలం కేటాయించొద్దని, వర్సిటీలో పదిఎకరాల స్థలం జెఎన్ఏఎఫ్ఎయూకు కేటాయించాలనే ప్రభుత్వ లేఖను వెనక్కు తీసుకోవాలని వర్సిటీ జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ వర్సిటీలో బుధవారం ప్రభుత్వ లేఖను వ్యతిరేకిస్తూ ఉద్యోగులు నిరసన కొనసాగించారు. ప్రభుత్వం తన ఆలోచనను వెంటనే ఉపసంహరించుకోవాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తూ సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) ఛైర్‌పర్సన్ ప్రొ. పల్లవీ కాబడే, కన్వీనర్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్, సెక్రటరీ జనరల్ డా.పి.వేణు గోపాల్‌రెడ్డి, ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఆడపిల్లల్లో సమతుల్యాన్ని పెంపొందించాలి



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న లలితానాయుడు, విద్యారెడ్డి తదితరులు

ఫతేనగర్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): దగెస్టాల్ట్ బిహేవియర్ ఇంటిలిజెన్స్ ఇనిస్టిట్యూట్ ఎల్ఎల్‌పీ, సాయిసేవా సంగ్, సత్యసాయి విద్యా మందిర్(అనాథ, నిరుపేదల పాఠశాల) భాగస్వామ్యంతో ఆడపిల్లలో భావోద్వేగం, సమతుల్యాన్ని పెంపొందించే సీడ్స్ కార్యక్రమాన్ని బుధవారం ఫతేనగర్ భవానీ నగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెరిడియన్ స్కూల్స్ అధ్యక్షురాలు లలిత నాయుడు ఇంజేటీ, నారాయణమ్మ ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రెసిడెంట్ విద్యారెడ్డి గునంపల్లి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీడ్స్ ప్రోగ్రాం ద్వార అన్ని వయస్సుల వారిలో అనుకూలత, స్థిరత్వం, భావోద్వేగ సమతుల్యాన్ని పెంపొందించేందుకు కావాల్సిన ప్రవర్తనా నైపుణ్యాన్ని వివరించడం జరిగిందన్నారు.

ఎమ్మెల్యే గాంధీపై వ్యాఖ్యలు సరికాదు



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు

హైదర్‌నగర్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీపై బీఆర్ఎస్ నాయకులు అవాకులు.. చెవాకులు మాట్లాడితే ఊరుకోమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిరుమర్తి రాజు హెచ్చరించారు. వివేకానందనగర్ డివిజన్ బాలకృష్ణానగర్‌లోని ఆయన నివాసంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు ఎమ్మెల్యే గాంధీపై చేసిన వాఖ్యలు సరికాదని అన్నారు. పదేళ్లుగా రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని, బీఆర్ఎస్ నాయకులు నోటికి వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని రాజు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50వేల ఉద్యోగాలు ఇచ్చారని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని, కేసీఆర్ మాత్రం ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై, ఎమ్మెల్యే గాంధీపై బీఆర్ఎస్ నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకోమని ఆయన హెచ్చరించారు.

అఖిల భారత పశుగణన పోస్టర్ ఆవిష్కరణ



21వ అఖిల భారత పశుగణన పోస్టరును ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

ఓల్డుబోయినపల్లి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఉపయోగపడే ఏ కార్యక్రమాన్నైనా స్వాగతించాలని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. 21వ అఖిల భారత పశుగణన పోస్టరును బుధవారం తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పశుగణన పశువుల సమగ్ర సమాచారాన్ని అందించే విధంగా సిబ్బంది పని చేయాలన్నారు. మండల పశువైద్యాధికారి డా. సంధ్యారాణి మాట్లాడుతూ.. బోయినపల్లి పశువైద్యశాల పరిధిలోని తిరుమల గిరి, మారేడిపల్లి, సికింద్రాబాద్, మండలంలో 22 మంది ఎన్యుమరేటర్లు, 4గురు సూపర్‌వైజర్లు సర్వే చేస్తున్నారని చెప్పారు. పశుసంపద, ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, కుక్కలు తదితర పశువుల వివరాలు రాబడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పశుగణన అధికారి యం. రాంచంద్రం పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ వసంతనగర్ సెక్షన్ పరిధిలోని జేఎన్‌టీయూ సబ్ స్టేషన్ వార్షిక మెయింటెన్స్ నేపథ్యంలో గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వాణి ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం12.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వసంతనగర్, సర్దార్‌పటేల్‌నగర్, మెడో ల్యాండ్స్, భగత్‌సింగ్ నగర్ ఫేజ్-2, గోకుల్ ప్లాట్స్, కేపీహెచ్‌బీ ఆరోఫేజ్, ఎస్ఎస్‌కాలనీ, ధర్మారెడ్డి ఫేజ్-2, భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-1, జేఎన్‌టీయూ క్యాంపస్, ఎన్ఆర్ఎస్ఏ, సీటీసీఐడీ, డైమండ్ హిల్స్, హైదర్‌నగర్ మెయిన్ రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

మీకోసం

కూకట్‌పల్లి జలమండలి అధికారుల సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జలమండలి పరిధిలో తాగునీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ సమస్యలు ఏమున్నా సంబంధిత సెక్షన్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్, జనరల్ మేనేజర్లను నేరుగా లేదా ఫోన్‌లో కూడా సంప్రదించొచ్చు.

● అంబటి ప్రభాకరరావు, జనరల్ మేనేజర్, కూకట్‌పల్లి జలమండలి	- 9989991064
● సబ్ డివిజన్-కూకట్‌పల్లి డీజీఎం తమ్మినేని నాగప్రియ	- 9989996001
● కూకట్‌పల్లి మేనేజర్ మహ్మద్ అమీరుద్దీన్	- 9989991117
● భాగ్యనగర్ మేనేజర్ సీహెచ్ ప్రశాంతి	- 9154866649
● వివేకానందనగర్ మేనేజర్ ఆర్.ప్రియాంక	- 9154866653
● యల్లమ్మబండ మేనేజర్ కె.జాన్సీ	- 9154866654
● సబ్ డివిజన్.. భరత్‌నగర్ డీజీఎం దువ్వూరి శిరీష	- 7337349723
● మూసాపేట్ మేనేజర్ ఎస్.సలోమి	- 7331185774
● భరత్‌నగర్ మేనేజర్ దువ్వూరి శిరీష	- 7337349723
● మోతీనగర్ మేనేజర్ ఎస్.విలియం ప్రకాష్	- 9154866652
● గాయత్రినగర్ మేనేజర్ పొరాన అన్వేత్ కుమార్	- 8790011922
● సబ్ డివిజన్.. కేపీహెచ్‌బీ డీజీఎం ఎండీ షంషీర్	- 9989992496
● బాలానగర్ మేనేజర్ రౌత్ అనిల్ కుమార్	- 9154866650
● కేపీహెచ్‌బీ మేనేజర్ పి.శ్రీకాంత్‌రెడ్డి	- 9154297408
● బాలాజీనగర్ మేనేజర్ ఎం.వైష్ణవి	- 9154866651
● హస్మత్‌పేట్ మేనేజర్ టి.తేజశ్వి	- 9154297401

బాలానగర్ పోలీస్ స్టేషన్ సమాచారం

జి. హనుమంతారావు, బాలానగర్ ఏసీపీ -	9490617101
టి. నర్సింహ రాజు, సీఐ బాలానగర్ -	9490617114
బి. నాగిరెడ్డి, డిటెక్టీవ్ ఇన్‌స్పెక్టర్ -	9490617130
సీహెచ్. రామ్‌నారాయణ, అడ్మిన్ ఎస్సై - (సెక్టార్ - 3, సెక్టార్ - 4 ఇన్‌చార్జి)	8919338941
డి. సుభాష్ - (సెక్టార్ -1 ఎస్సై)	8712568262
మహ్మద్ హాజీ మియా - (డిటెక్టివ్ సబ్ ఇన్‌స్పెక్టర్) - సెక్టార్ - 2 ఇన్‌చార్జి	8712663384
పెట్రోమొబైల్ -1 -	8333993416
పెట్రోమొబైల్ - 2 -	8333993417

● **సిబ్బంది**

ఏఎస్సైలు - 2, హెడ్‌కానిస్టేబుళ్లు - 8
కానిస్టేబుళ్లు - 8, లేడీ కానిస్టేబుళ్లు - 9

● **పోలీస్‌స్టేషన్ల పరిధిలోని సెక్టార్ల వివరాలు**

సెక్టార్ - 1
బాలానగర్ విలేజ్, దాసరి బస్తీ, రాజూ కాలనీ, చరబండరాజూనగర్, కల్యాన్‌నగర్, సాయీనగర్, వినాయకనగర్, గీతానగర్, నవజీవన్‌నగర్, గడ్డిచేను, బీహెచ్ఈయల్ ఆర్అండ్‌డీ, ఫిరోజ్‌గూడ, అంతమ్మబస్తీ, పూల్‌బాగ్ కాలనీ, వాణీనగర్, హెచ్ఏఎల్ కాలనీ

సెక్టార్ - 2
నాగార్జునా కాలనీ, శోభనా కాలనీ, అక్షయ్‌ఎన్‌క్లేవ్, గౌతమీనగర్, ఓల్డుఎయిర్‌పోర్టు రోడ్డు, మాధవీనగర్, బాలానగర్ టీ జంక్షన్, నర్సాపూర్ ఎక్స్ రోడ్డు, కోమటిబస్తీ, సీఐఈ బాలానగర్, టీఐఈ బాలానగర్, ఏపీఐఈ బాలానగర్, ఎస్‌వీసీఐఈ బాలానగర్, ఐడీపీఎల్ హట్స్, అమృతానగర్ తండా, నైపర్ బాలానగర్, ఐడీఏ బాలానగర్, ఇందిరానగర్, చిత్తారమ్మబస్తీ.

సెక్టార్ - 3
ఐడీపీఎల్ కాలనీ, పద్మానగర్ ఫేజ్-1, బాల్‌రెడ్డినగర్, రామ్‌రెడ్డినగర్, పాపయ్యయాదవ్‌నగర్, ఎన్టీఆర్‌నగర్, ఐడీపీఎల్ కాలనీ,

సెక్టార్ - 4
అంబేడ్కర్‌నగర్, ఇందిరాగాంధీనగర్, ఆదర్శనగర్, సుమిత్రానగర్, సౌభాగ్యనగర్, ఏపీహెచ్‌బీకాలనీ, పట్వారి ఎన్‌క్లేవ్, గురుమూర్తినగర్, గిరినగర్ గుడెన్‌మెట్, గుడెన్‌మెట్ ఎక్స్ రోడ్డు, రంగారెడ్డినగర్, చెన్నారెడ్డినగర్, ఐడీఏ కూకట్‌పల్లి.



కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో ఎస్ఎంఆర్ హైల్యాండ్ అపార్ట్‌మెంట్స్ నూతన అసోసియేషన్ సభ్యులు

ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి చర్యలు

మియాపూర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నానని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. మియాపూర్ ఎస్ఎంఆర్ హైల్యాండ్ అపార్ట్‌మెంట్స్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నుకున్న కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అందరూ కలిసికట్టుగా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మల్లారెడ్డి, గౌరవ ఉపాధ్యక్షుడిగా సదానంద, అధ్యక్షులుగా నర్సిరెడ్డి, ఉపాధ్యక్షులు జైతీర్థ, నవీన్, జనరల్ సెక్రటరీ లక్ష్మణ్‌రావు, అసోసియేషన్ సభ్యులు పిచ్చయ్య, హరికిషోర్, శోభ, సుగుణ, బాలరాజ్, రాజేష్‌పాండే, వాణి, కల్యాణ్, వేదశ్రీ తదితరులు పాల్గొన్నారు.



గోపన్‌పల్లి తండాలో అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ

రాయదుర్గం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి గోపన్‌పల్లి తండాకు చెందిన సీనియర్ నాయకుడు శ్రీరామనాయక్ ఆధ్వర్యంలో బుధవారం అయ్యప్ప మహాపడిపూజ నిర్వహించారు. కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం అయ్యప్ప స్వాములకు నిర్వహించిన భిక్షలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా భక్తులు ఆలపించిన గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో స్థానికులు శివసింగ్, నర్సింగ్‌నాయక్, ప్రభాకర్, ప్రకాశ్, బాబులు నాయక్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



అయ్యప్ప పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు

తులసివనంలో..

హైదర్‌నగర్, నవంబరు20(ఆంధ్రజ్యోతి): ఆల్విన్ కాలనీ డివిజన్ తులసివనంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అనిల్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో బుధవారం అయ్యప్ప మహాపడి పూజ నిర్వహించారు. పూజకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై అయ్యప్పకు ప్రత్యేక పూజలు చేశారు. కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, స్థానికులు ప్రసాద్, కాశినాథ్‌యాదవ్, పోశెట్టిగౌడ్, ఆదర్శ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు


రాయదుర్గం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఖాజాగూడ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ భాస్కర్ తెలిపారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఖాజాగూడ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామన్నారు.

ఇతర వర్సిటీలకు స్థలం కేటాయించొద్దు



వర్సిటీలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డా.బీఆర్ అంబేడ్కర్ వర్సిటీ ఉద్యోగులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): డా.బీఆర్ అంబేడ్కర్ వర్సిటీలో ఇతర యూనివర్సిటీలకు స్థలం కేటాయించొద్దని, వర్సిటీలో పదిఎకరాల స్థలం జెఎన్ఏఎఫ్ఏయూకు కేటాయించాలనే ప్రభుత్వ లేఖను వెనక్కు తీసుకోవాలని వర్సిటీ జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ వర్సిటీలో బుధవారం ప్రభుత్వ లేఖను వ్యతిరేకిస్తూ ఉద్యోగులు నిరసన కొనసాగించారు. ప్రభుత్వం తన ఆలోచనను వెంటనే ఉపసంహరించుకోవాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తూ సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) ఛైర్‌పర్సన్ ప్రొ. పల్లవీ కాబడే, కన్వీనర్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్, సెక్రటరీ జనరల్ డా.పి.వేణు గోపాల్‌రెడ్డి, ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



విద్యార్థులకు గోల్డుమెడల్, పీజీ, డిగ్రీ పట్టాలను అందజేస్తున్న డా. అరుణీష్ చావ, అతిథులు

ఫార్మారంగానికి మంచి భవిష్యత్తు

● డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ కార్యదర్శి అరుణీష్ చావ

బాలానగర్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ఫార్మారంగానికి రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ కార్యదర్శి డా. అరుణీష్ అన్నారు. బాలానగర్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(నైపర్)లో బుధవారం 12వ స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ కార్యదర్శి డా. అరుణీష్ చావ ముఖ్యఅతిథిగా హాజరై ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫార్మా రంగంలో పట్టాలు పొందిన విద్యార్థులు నూతన ఔషధాల తయారీపై దృష్టి పెట్టాలని సూచించారు. ఫార్మారంగానికి ఉన్న ప్రత్యేకత, అవకాశాలను నైపర్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ ఛైర్మన్, లారాస్ ల్యాబ్స్ సీఈఓ డా. సత్యనారాయణ చావ విద్యార్థులకు వివరించారు. అనంతరం నైపర్‌మెడికల్ కెమిస్ట్రీలో ప్రతిభను కనబరచిన దుర్గంరాణి, ఠాకూర్ వాణిశ్రీ, ఫార్మస్యూటికల్ అనాలసిస్‌లో బోసే వైశాలి ఆనందరావు, ఫార్మకాలజీ, టాక్సికాలజీలో లిజోమణికి, రెగ్యులేటరీ టాక్సికాలజీలో రశా శుక్లతో పాటు మరిన్ని రంగాల్లో గోల్డుమెడల్ సాధించిన ప్రతిభా వంతులకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. నైపర్ ప్రొఫెసర్, డీన్ నండూరి శ్రీనివాస్, నైపర్ రిజిస్ట్రార్ డా. బి.లక్ష్మి పాల్గొన్నారు.

ఎక్కడ చూసినా మురుగు పరుగులు

● ప్రధాన రహదారులతో పాటు కాలనీల్లోనూ ఇదే పరిస్థితి ● కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా పరిష్కారం కాని సమస్య ● దుర్వాసనతో శేరిలింగంపల్లి ప్రజల అవస్థలు

మియాపూర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): కోట్ల రూపాయలు వెచ్చించినా దశాబ్దన్నర కాలంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడటం లేదు. ఎక్కడ చూసినా రోడ్లపై మురుగు పారుతోంది. ప్రధాన రహదారులతో పాటు కాలనీలు, బస్తీ రహదారులు మురుగుతో కంపుకొడుతున్నాయి. మదీనాగూడ వద్ద జాతీయ రహదారిపై వారం రోజులుగా మురుగునీరు నిల్వ ఉన్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. దీంతో వాహనదారులు, స్థానికులు ఎగసి వస్తున్న దుర్వాసనతో పాటు మురుగు నీటిలో రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాపిరెడ్డికాలనీ, ప్రేంనగర్, ఎంఏ నగర్, మక్తా పరిసర ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. కొండాపూర్ ప్రధాన రహదారిలో అప్పుడప్పుడు మురుగునీరు పారుతోంది. తాత్కాలికంగా మురుగునీటి కట్టడికి చర్యలు తీసుకుంటున్న అధికారులు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమవుతున్నారు. ప్రధానంగా పటేల్‌చెరువు సీవరేజ్‌ప్లాంట్ నిర్మాణం పూర్తయినా.. ఇప్పటి వరకు ప్రారంభం కాలేదు. చందానగర్ వేమనకాలనీలో సీవరేజ్ ప్లాంట్ నిర్మాణం పరిస్థితి కూడా ఇదే విధంగా ఉంది. అన్ని కాలనీల్లో డ్రైనేజీ పైప్‌లైన్ల నిర్మాణం పూర్తయినప్పటికీ ఔట్‌లేట్స్ కలపకపోవడం, భారీ వాహనాలు తిరిగే సమయంలో మ్యాన్‌హోళ్లు పగిలిపోయి మురుగు రోడ్లపైకి వస్తోంది. వీటికి మరమ్మతులు చేసినప్పటికీ మున్నాళ్లకే మళ్లీ ఇదే పరిస్థితి వస్తోంది. ఇప్పటికైనా ఈ ప్రాంతాల్లో అధికారులు డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరిచి, చెరువు పరిసర కాలనీల మురుగు చెరువుల్లో కలవకుండా సీవరేజ్ ప్లాంట్‌లకు ఔట్‌లేట్‌లు కలిపి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

> పనులు చేసేటప్పుడు అధికారులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించకపోవడంతో పాటు నాణ్యత ప్రమాణాలను పాటించకపోడంతో ప్రజలకు ఉపయోగపడాల్సిన అభివృద్ధి పనులు కొద్ది కాలానికే నిరుపయోగంగా మారుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల అలసత్వం కారణంగా ప్రజాధనం వృథా అవుతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థే దీనికి నిదర్శనం.



మదీనాగూడ వద్ద జాతీయ రహదారి పక్కన నిల్వ ఉన్న మురుగునీరు

ఒరిగిన భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

● సెట్‌బ్యాక్ వదలకుండా తవ్వడం వల్లే ప్రమాదం: గాంధీ

మియాపూర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ సిద్దిక్ నగర్‌లో అకస్మాత్తుగా ఓ పక్కకు ఒరిగిన ఐదంతస్తుల భవనాన్ని మంగళవారం రాత్రి పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, సిద్దిక్‌నగర్‌లోని సెల్లార్ గుంతలోకి భవనం ఒరిగిపోయిందని తెలియడంతో జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి, కార్పొరేటర్ హమీద్‌పటేల్, జీహెచ్ఎంసీ, డీఆర్ఎఫ్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించి అన్ని శాఖలను అప్రమత్తం చేశామన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని, సెట్ బ్యాక్ లేకుండా పక్కన సెల్లార్ గుంత తవ్వడం వల్లే పక్క భవనం ఓ వైపునకు ఒరిగిపోయిందని, దీంతో కాలనీ వాసులు భయభ్రాంతులకు గురయ్యారని తెలిపారు. ఒరిగిన భవనంలో ఉంటున్న వారితో పాటు చుట్టుపక్కల నివాసం ఉంటున్న వారిని కూడా ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతానికి తరలించామన్నారు. అక్రమంగా తీస్తున్న సెల్లార్లపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, అనుమతి లేకుండా తీస్తున్న సెల్లార్లను వెంటనే ఆపివేయాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాలనీ వాసులు ఎటువంటి భయభ్రాంతులకు గురికావద్దని, అన్ని స్వీయ రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.



సిద్దిక్‌నగర్‌లో ఒరిగిన భవనాన్ని అధికారులతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

అఖిల భారత పశుగణన పోస్టర్ ఆవిష్కరణ

ఓల్డుబోయినపల్లి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఉపయోగపడే ఏ కార్యక్రమాన్నైనా స్వాగతించాలని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. 21వ అఖిల భారత పశుగణన పోస్టరును బుధవారం తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పశుగణన పశువుల సమగ్ర సమాచారాన్ని అందించే విధంగా సిబ్బంది పని చేయాలన్నారు. మండల పశువైద్యాధికారి డా. సంధ్యారాణీ మాట్లాడుతూ.. బోయినపల్లి పశువైద్యశాల పరిధిలోని తిరుమలగిరి, మారెడిపల్లి, సికింద్రాబాద్, మండలంలో 22 మంది ఎన్యుమరేటర్లు, 4గురు సూపర్‌వైజర్లు సర్వే చేస్తున్నారని చెప్పారు. పశుసంపద, ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, కుక్కలు తదితర పశువుల వివరాలు రాబడుతున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో పశుగణన అధికారి యం. రాంచంద్రం పాల్గొన్నారు.

ఇష్టానుసారంగా మాట్లాడితే సహించం

● బీఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ నేత చిరుమర్తి రాజు హెచ్చరిక

హైదర్‌నగర్, నవంబరు20(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే గాంధీపై ఇష్టానుసారంగా మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిరుమర్తి రాజు బీఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గాంధీపై బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు చేసిన వాఖ్యలను బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఖండించారు. గత పదేళ్లుగా రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని, ఆ పార్టీ నాయకులు నోటికి వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగాలు ఇచ్చారని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని, కేసీఆర్ మాత్రం ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి అధికారం ఇచ్చారని, తాము వారి కోసం మాత్రమే పనిచేస్తామన్నారు. అధికారం పోయిందనే అక్కసుతో నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. గత పదేళ్లుగా శంభీపూర్ రాజు చేసిన సెటిల్మెంట్లు, కబ్జాలు అన్ని బయటికి తీసే రోజు దగ్గరలోనే ఉందని చిరుమర్తి రాజు అన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చిరుమర్తి రాజు, తదితరులు

కన్నుల పండువగా సీతారాముల కల్యాణోత్సవం

భెల్‌కాలనీ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): శ్రీరామ నామస్మరణ...మేళతాళాలు..మంగళవాయిద్యాల నడుమ సీతాసమేత రామచంద్రస్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కార్తీకమాసం, పునర్వసు నక్షత్రం సందర్భంగా ఎంఐజీ కాలనీలోని శ్రీరామాలయంలో బుధవారం స్వామివారికి విశేషపూజలు జరిగాయి. ప్రతినెలా పునర్వసు నక్షత్రం సందర్భంగా జరిగే కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయంలో గల లక్ష్మణ ఆంజనేయ సమేత సీతారామచంద్రస్వామి మూలమూర్తులకు మొదట పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కల్యాణ మండపంలో ఉత్సవమూర్తులకు వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ సీతారాముల కల్యాణం నిర్వ హించారు. అనంతరం నిర్వహించిన అన్న సమారాధనలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల కోసం వచ్చి గంజాయి విక్రయం

● గచ్చిబౌలిలో ఇద్దరు విక్రేతలతో పాటు ముగ్గురు కొనుగోలుదార్ల అరెస్టు

● 5.50 కిలోల సరుకు స్వాధీనం

రాయదుర్గం, నవంబరు20 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకులతో పాటు ముగ్గురు వినియోగదారులను రాయదుర్గం పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 5.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. రాజమండ్రికి చెందిన రవికృష్ణ(22), నాగపవన్(23) సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేసేందుకు ఆరు నెలల క్రితం హైదరాబాద్‌కు వచ్చారు. మాదాపూర్‌లో ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగానికి కావాల్సిన శిక్షణ తీసుకుంటున్నారు. కాగా, ఈ ప్రాంతంలో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని తెలుసుకున్న వీరు కొంతకాలంగా రాజమండ్రి నుంచి గుట్టుచప్పుడు కాకుండా గంజాయి తెచ్చి విక్రయిస్తున్నారు. గతంలో 2.50 కిలోల గంజాయి తీసుకొచ్చి విక్రయించారు. అదే విధంగా 5.50 కిలోల గంజాయిని తీసుకొచ్చి బుధవారం ఉదయం 11 గంటల సమయంలో గచ్చిబౌలిలోని హల్‌సలాబ్ హోటల్ ప్రాంతంలో సాయికిరణ్, కమల్‌జైన్, జయేష్ కుమార్‌కు విక్రయించేందుకు యత్నిస్తున్నారు. వీరి వ్యవహారంపై విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి వెళ్లి ఐదుగురినీ అదుపులోకి తీసుకుని గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అయితే, ఈ ఐదుగురిపై గతంలో ఎలాంటి కేసు లేదని తమ విచారణలో తేలిందని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. మాదక ద్రవ్యాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించామన్నారు.

1400 కిలోల అల్లం, వెల్లుల్లి మిశ్రమం సీజ్

● 50 కిలోల సింథటిక్ రంగులు కూడా

● ఆనంద్‌బాగ్‌లో హోటల్, బేకరీలో తనిఖీలు

హైదరాబాద్ సిటీ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మహానగరంలో కల్తీ అల్లం వెల్లుల్లి మిశ్రమం తయారీ జోరుగా సాగుతోంది. పరిమిత స్థాయిలో అల్లం, వెల్లుల్లి వాడుతూ.. సింథటిక్ రంగులు, సిట్రిక్ యాసిడ్, ఇతరత్రా పదార్థాలు మిశ్రమంలో కలుపుతున్నారు. కాటేదాన్‌లో తెలంగాణ కమిషనర్ ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీలు నిర్వహించింది. అక్కడి ఎస్‌కేఆర్ ఫుడ్ ప్రొడక్ట్స్ సంస్థలో 1000 కిలోలు, ఉమాని ఫుడ్స్ ఇంటర్నేషనల్‌లోనూ 400 కిలో ప్యాకేజ్డ్ కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్, రంగు వచ్చేలా ఈ మిశ్రమంలో కలిపేందుకు ఉంచిన 50 కిలోల సింథటిక్(టార్ట్రజైన్) రంగులనూ స్వాధీనం చేసుకున్నారు. మిశ్రమం తయారు చేస్తోన్న కేంద్రాల్లో పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని, గ్రైండింగ్, వాష్ ఏరియా వద్ద నీటి నిల్వలు, తయారీ, స్టోరేజ్‌లో కనీస ప్రమాణాలు పాటించడం లేదని గుర్తించారు. నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపిన అధికారులు.. రెండు తయారీ కేంద్రాలను సీజ్ చేశారు. అనుమతులు రద్దు చేవామని, చట్ట ప్రకారం తదుపరి చర్యలుంటాయని పేర్కొన్నారు. ఎలాంటి బోర్డులు లేకుండా అల్లంవెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తోన్న సంస్థ.. ప్లాస్టిక్ డబ్బాల్లో ప్యాక్ చేసి విక్రయిస్తున్నాయి.



అధికారులు సీజ్ చేసిన అల్లం వెల్లుల్లి మిశ్రమం

ఆనంద్‌బాగ్‌లో...

జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఆధ్వర్యంలో బుధవారం ఆనంద్‌బాగ్‌లోని మురుగన్ హోటల్, కాకతీయనగర్‌లోని శ్రీ తిరుమల బేకరీలో జీహెచ్ఎంసీ అధికారులు తనిఖీ చేశారు. హోటల్, బేకరీలో అపరిశుభ్ర వాతావరణం ఉందని గుర్తించి.. జీహెచ్ఎంసీ యాక్ట్ 1955 ప్రకారం ట్రయల్ కేసులు నమోదు చేశారు.



'రైటింగ్ ఆర్కిటెక్చర్' పోటీల్లో పాల్గొన్న గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు

నాసా ప్రాంతీయ కన్వెన్షన్‌లో ప్రతిభచాటిన గీతం విద్యార్థిని..

'రైటింగ్ ఆర్కిటెక్చర్' పోటీల్లో ప్రత్యేక అవార్డు

పటాన్‌చెరు రూరల్, నవంబరు 20: నాసా 67వ ప్రాంతీయ కన్వెన్షన్‌లో గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ రెండో ఏడాది విద్యార్థిని రేష్మిక రైటింగ్ ఆర్కిటెక్చర్ పోటీలో ప్రత్యేక ప్రస్తావన అవార్డును అందుకుని తన ప్రతిభను చాటిందని ఇన్‌చార్జి డైరెక్టర్ బంధన్ కుమార్ మిశ్రా బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈ ఘనత గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ కు ఓ అద్భుత క్షణమని, ఈ ప్రశంసలు గీతంలోని ఉన్నత విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తోందని తెలిపారు. నిర్మాణ ఆలోచనలను విమర్శనాత్మకంగా విశ్లేషించి చెప్పడం ద్వారా రేష్మిక తన అసాధారణ సామర్థ్యాన్ని చాటిందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని అరోరాస్ డిజైన్ అకాడమీలో ఇటీవల జరిగిన 67వ నాసా ప్రాంతీయ కన్వెన్షన్ లో దాదాపు 25 మంది మొదటి, రెండో ఏడాది గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు పాల్గొన్నట్టు ఆయన తెలియజేశారు. భారత దేశంలో ఉన్న ఔత్సాహిక ఆర్కిటెక్ట్‌లను ఒకచోటకు చేర్చి, వారిలోని సృజనాత్మకత, ఆవిష్కరణలను ప్రదర్శించేందుకు ఈ కార్యక్రమం ఓ వేదికను అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో గీతం విద్యార్థులను అధ్యాపకురాలు శ్రుతి గావాలి సమన్వయం చేశారని ఆయన తెలియజేశారు.

ఆరోపణలు మాని హామీలను నెరవేర్చండి

● మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు



హైదర్‌నగర్, నవంబరు20 (ఆంధ్రజ్యోతి): పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ ప్రజలకు ఏమీ చేయలేదని, తాను ముఖ్యమంత్రి అయ్యి పది నెలలు కాలేదని, తనను దింపేయాలని కుట్ర చేస్తున్నారని వేములవాడలో జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వ విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలను ఖండిస్తున్నాని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని, రైతులకు రూ. 18 వేల కోట్లు 23 లక్షల రుణమాఫీ చేశామని ముఖ్యమంత్రి చెప్పారని, అందులో నిజం లేదన్నారు. ప్రభుత్వానికి ప్రజల భూమి అవసరమైతే వారిని ఒప్పించి తీసుకోవాల్సి ఉండగా, ఎందుకు వారిని అరెస్ట్ చేయించారో ముఖ్యమంత్రి చెప్పాలని రంగారావు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరో గ్యారంటీ హామీలను అమలు చేయాలని మాధవరం రంగారావు ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమశాఖ ఉపసంచాలకులు ఆశన్న

'పీఎం విశ్వకర్మ' రుణాలకు దరఖాస్తు చేసుకోండి

● బీసీ సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఆశన్న

హైదరాబాద్ సిటీ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): స్వయం ఉపాధి ప్రాతిపాదికన అసంఘటిత రంగంలో చేతులు, పనిముట్లతో పనిచేసేవారు ప్రధానమంత్రి విశ్వకర్మయోజన కింద ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని బీసీ సంక్షేమశాఖ ఉపసంచాలకుడు జి.ఆశన్న తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బీసీ కులసంఘాలు, ఎన్జీఓలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆశన్న మాట్లాడుతూ, పీఎం విశ్వకర్మ యోజన పథకం కింద కులవృత్తిదారులు, చేతివృత్తిదారులు, పనిముట్ల వృత్తిదారులకు ఆర్థిక సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అర్హులు నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోందని తెలిపారు. ఈ పథకం కింద లక్ష రుణం ఐదు శాతం వడ్డీపై ఇస్తుందని, దరఖాస్తు చేసుకున్న వారికి శిక్షణ ఇవ్వడం, ఆ సమయంలో స్కాలర్‌షిప్‌తో పాటు సర్టిఫికెట్ అందజేస్తామన్నారు. లక్ష రూపాయల రుణం 18 నెలల్లో తిరిగి చెల్లించిన వారికి మళ్లీ రూ.2లక్షల రుణమిస్తామని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకునే నాటికి లబ్ధిదారుల వయస్సు కనీసం 18 సంవత్సరాలు ఉండాలన్నారు. ఈ పథకం కింద కుటుంబంలో ఒకరికి మాత్రమే రిజిస్ట్రేషన్ పరిమితమని, అర్హత కలిగిన కుల వృత్తులవారు కామన్ సర్వీస్ సెంటర్‌కు వెళ్లి http://pmviswakama.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సర్వే ఆఫీసర్ వి.శ్రీరామ్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఇలియజ్ అహ్మద్, జిల్లా సహాయ అభివృద్ధి అధికారులు టీ.నరసింహులు, డి.కృష్ణమాచారి వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

గృహిణి ఆత్మహత్య

బాలానగర్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో ఓ గృహిణి ఆత్మహత్య చేసుకుంది. బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధి వినాయకనగర్‌లో బుధవారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మోతిగోన్న ఉమాపతి, భార్య దేవి, ఇద్దరు పిల్లలతో కలిసి నివాసముంటున్నారు. భార్యాభర్తల మధ్య మనస్పర్థలు తలెత్తి గొడవపడేవారు. ఈక్రమంలో దేవి అప్పుడప్పుడు మద్యం తాగేది. మంగళవారం రాత్రి భార్యాభర్త వాదులాడుకొని వేర్వేరు గదుల్లో పడుకున్నారు. బుధవారం ఉదయం 9 దాటినా భార్య తలుపు తీయకపోవడంతో తలుపు బద్దలు కొట్టి చూసే సరికి దేవి ఫ్యానుకు వేలాడుతూ కనిపించింది. సమాచారం అందుకున్న బాలానగర్ పోలీసులు క్లూస్ టీంను పిలిపించి ఆధారాలు సేకరించారు. భర్త ఉమాపతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిజాంపేట్ కార్పొరేషన్‌లో 60 శాతం పైగా సమగ్ర సర్వే పూర్తి

- సర్వేపై ఎలాంటి అపోహలు వద్దు : కమిషనర్
- సమగ్ర సర్వేతోనే భావితరాల అభివృద్ధి


నిజాంపేట్ కార్పొరేషన్ కమిషనర్ ఎండీ సాబేర్ అలీ

నిజాంపేట్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): కుటుంబ సమగ్ర సర్వేను నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో పకడ్బందీగా నిర్వహిస్తున్నామని కమిషనర్ ఎండీ సాబేర్ అలీ తెలిపారు. కార్పొరేషన్‌లో 60వేల 7 వందల 50 నివాసాలున్నాయని, దాదాపు 65 శాతం పైగా సర్వే పూర్తి చేశామని, మరో వారం రోజుల వ్యవధిలో 100 శాతం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. 550 మందికి పైగా ఎన్యూమరేటర్లతో ఈ సర్వే కొనసాగుతుందని, వారికి తగిన విధంగా సూపర్‌వైజర్లను నియమించామని, వారి పర్యవేక్షణలో ఈ సర్వే కొనసాగుతుందన్నారు. సర్వే విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలకు పోవద్దని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ సర్వే కొనసాగుతుందన్నారు. సర్వే విషయంలో కొందరు వివరాలు చెప్పడానికి ఆలోచిస్తున్నారని, అయినా మీ వద్దకు వచ్చే ఎన్యూమరేటర్లు మిమ్ములను ఇబ్బంది పెట్టకుండా, మీరు ఇచ్చిన సమాచారాన్ని మాత్రమే నమోదు చేసుకుంటారు కాబట్టి, ఇతరత్రా ఆలోచనలు దృష్టిలో పెట్టుకోవద్దని అన్నారు. ఈ సర్వే ద్వారా ప్రభుత్వ పథకాల అమలు సమగ్రంగా జరిగే అవకాశం ఉందన్నారు.

కాబట్టి పెరిగిన జనాభాకు అనుగుణంగా భవిష్యత్తులో కాలనీల్లో నీటి సరఫరా, డ్రైనేజీ, రోడ్డు వెడల్పు వంటి సకల సౌకర్యాలను కల్పించడానికి ప్రభుత్వం తగిన విధంగా నిధులను వెచ్చించే అవకాశం ఉంటుందన్నారు. ఒక్కరూ మీ ఇళ్లకు వద్దకు వచ్చే ఎన్యూమరేటర్లకు సమాచారాన్ని అందించి, నిజాంపేట్ కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కోరారు.

పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ


హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

గాజులరామారం, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): పురాతన కాలంలో దేవాలయాల నిర్మాణాల్లో వేద పండితులు అనేక శక్తులతో స్వామివార్ల విగ్రహ ప్రతిష్ఠను చేయడం వల్ల ఆ పరిసర ప్రాంతాలు శక్తివంతమై, ఆలయాలకు వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక చింతన పెంపొందుతుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్‌లోని బతుకమ్మబండలో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

పీఠాధిపతుల సమక్షంలో పరమేశ్వర పంతులు ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణలతో శ్రీపంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, నాయకులు, పండితులు పాల్గొన్నారు.

‘పది’లో సగర్వంగా నిలిచేలా..!

- కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా బోధన
- ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న ఉపాధ్యాయులు

గాజులరామారం, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ మండలంలో 11 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉండగా అందులో గాజులరామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల చదువులు, క్రమశిక్షణలో ప్రత్యేకతను చాటుకుంటుంది. ప్రభుత్వ పాఠశాలలు అంటే అందరూ చులకనగా చూసే స్థాయి నుంచి, ఈ పాఠశాలలోనే మా పిల్లలు చదివితే వారి భవిష్యత్తు బాగుపడుతుందనే స్థాయికి తీసుకువచ్చారు గాజులరామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్‌రెడ్డి. తోటి ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, ప్రతీ సంవత్సరం పదోతరగతిలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచుకుంటూ, మండలంలోనే మొదటిస్థానంలో నిలిచేవిధంగా కృషిచేస్తున్నారు.

పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య

2018లో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 220 ఉండగా, ప్రస్తుతం 550 మందికి చేరింది. తెలుగు, ఇంగ్లీష్ మీడియాల్లో 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు చదువుతున్నారు. తరగతికి రెండు సెక్షన్లు ఏర్పాటు చేసి, చదువులో వెనుకబడిన ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధను చూపిస్తూ, వారి నైపుణ్యాన్ని వెలికితీస్తున్నారు. కార్పొరేట్ స్కూల్లో చదువుకునే విద్యార్థులతో సమానంగా, ఈ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ఇంగ్లీష్‌లో మాట్లాడటం, డిజిటల్ తరగతుల్లో ముందుండటం, సైన్స్‌ఫేర్ నిర్వహిస్తే ప్రతీ ఒక్క విద్యార్థి తన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ, తన ప్రాజెక్టులను పూర్తిచేసి, ఉపాధ్యాయుల మెప్పును పొందుతున్నారు.

నూతన పాఠశాల ఏర్పాటు

గాజులరామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గ్రాండ్ ఫార్మా కంపెనీ సీఎస్ఆర్ నిధులతో పాఠశాలలో మౌలిక సదుపాయాలను విద్యార్థులకు కల్పించింది. 6వందల మంది విద్యార్థులు ఒకేసారి భోజనం చేసేందుకు డైనింగ్ హాల్, నాలుగు అదనపు తరగతుల నిర్మాణం, ప్రధానోపాధ్యాయుని గది, వంటశాల, స్టోర్‌రూమ్, అధునాతన వాచ్‌మ్యాన్ గదిని నిర్మించింది.

తల్లిదండ్రులతో సమావేశం

పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు సమావేశాన్ని ఏర్పాటు చేసి చర్చించడమే కాక, పిల్లలు ఇంటికి రాగానే చదువుపై ఎలా దృష్టి పెట్టాలో వారికి ఉపాధ్యాయులు వివరిస్తున్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కృషి వల్ల 2022-23లో పదోతరగతిలో 75శాతం, 2023-24లో 80 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

పది విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు

ఈ విద్యా సంవత్సరం పదో తరగతిలో 50 మంది ఇంగ్లీష్, 26మంది విద్యార్థులు తెలుగు మీడియాల్లో విద్యనభసిస్తున్నారు.

వీరు పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించేందుకు అక్టోబరు నుంచి స్కూల్ అయిన తర్వాత సాయంత్రం 4 గంటల నుంచి 5.30 గంటల వరకు ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ, డిజిటల్ విధానంలో వారికి అర్థమయ్యే రీతిగా బోధిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు 10/10 జీపీఏ సాధించి, జిల్లాలోనే ప్రథమస్థానంలో నిలిచేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు.


ప్రత్యేక తరగతుల్లో విద్యార్థులు


పాఠశాలలో ఉపాధ్యాయులు

నైపుణ్యాన్ని పెంచేందుకు కృషి



విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరేందుకు పాఠశాల స్థాయి నుంచే ఉపాధ్యాయులు వారిని తీర్చిదిద్దాలి. పట్టుదలతో చదివి, వారు అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చేందుకు ఉపాధ్యాయులు బీజం వేయాలి.

- అశోక్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు

ఫార్ములాలను అర్థం చేసుకుంటే..



విద్యార్థులు లెక్కలు సబ్జెక్టు అనగానే భయపడకూడదు, సబ్జెక్టులో ఉండే ఫార్ములాను అర్థం చేసుకుంటే చాలా సులువుగా వాటిని పరిష్కరించవచ్చు, లెక్కలపై విద్యార్థులు ఆసక్తి చూపి, సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవాలి.

- నర్సిరెడ్డి, లెక్కల మాస్టర్

సైన్స్‌పై అవగాహన పెంచుకుంటే సులువే



సైన్స్ అనగానే విద్యార్థులు ఒక్కసారిగా భయపడతారు. ఈ సబ్జెక్టు అర్థం కావడం లేదని, విద్యార్థులు అంటుంటారు. వారు పుస్తకాలు చదివితే తేలికగా అర్థమవుతుంది. సైన్స్‌పై అవగాహన పెంచుకుంటే సులువుగా అర్థం అవుతుంది.

- పుష్పలత, సైన్స్ టీచర్

సులువుగా అర్థమవుతోంది



ఉపాధ్యాయులు మాకు అర్థమయ్యే విధంగా చదువును చెబుతున్నారు. ఏమైనా డౌట్‌లు ఉంటే, వాటిని పరిష్కరిస్తూ, సబ్జెక్టుపై అవగాహన పెంచుతున్నారు.

- మహేశ్వరి, విద్యార్థిని

మల్లారెడ్డి ఆస్పత్రిపై కేసు నమోదు

- చికిత్స పొందుతూ మహిళ మృతి చెందడంపై ఫిర్యాదు
- ఆలస్యంగా సమాచారం అందించారని కుమార్తె ఆరోపణ

గాజులరామారం, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): మెదక్ జిల్లా, నారాయణపేట్ మండలం, సాతూరుపల్లి గ్రామానికి చెందిన నర్సింహులు భార్య రాగి చిన్నవలోల్ల లక్ష్మి (48)ను అనారోగ్యంతో ఆగస్టు 31న సూరారం మల్లారెడ్డి ఆస్పత్రికి చికిత్స కోసం తీసుకువచ్చారు. అయితే వైద్య పరీక్షలు చేసిన బ్రెయిన్ స్పెషలిస్ట్ డాక్టర్ ఆమె మెడలో ఒక నరం తెగిపోయిందని, ఆపరేషన్ చేస్తే నయమవుతుందని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. చికిత్స నిమిత్తం మొదటగా రూ. 25 వేలను మహిళ కుటుంబ సభ్యులు చెల్లించారు.

సెప్టెంబరు 3న ఆపరేషన్ డాక్టర్లు ఆపరేషన్ సక్సెస్ అయిందని తెలిపారు. రెండు రోజులు అబ్జర్వేషన్ కోసమని వెంటిలేటర్‌పై ఉంచారు. అనంతరం 6న మరోసారి పేషెంట్‌కు బ్రెయిన్ స్కాన్ చేసిన డాక్టర్ మహిళ కుటుంబ సభ్యులతో ఆమె ఆరోగ్యం బాగాలేదని, కోలుకోవడానికి శరీరం సహకరించడం లేదని తెలిపారు. మరలా 10వ తేదీన వైద్యులు కుటుంబ సభ్యులను పిలిపించి, 9వ తేదీ ఉదయాన్నే మహిళకు స్ట్రోక్ వచ్చిందని, పరిస్థితి కష్టమని, ఆమెను ఇంటికి తీసుకువెళ్లమని, అయితే రూ.78 వేలు చెల్లించి తీసుకువెళ్లాలని చెప్పారు. 9వ తేదీ మహిళకు స్ట్రోక్ వస్తే, 10న తెలపడం ఏమిటని డాక్టర్‌ను కుటుంబ సభ్యులు నిలదీశారు. అనంతరం మెడికల్ రిపోర్టు ఏమి ఇవ్వకుండా, కాగితంపై సంతకం తీసుకొని, తీసుకువెళ్లేందుకు ఆస్పత్రి సిబ్బంది అనుమతించారు. ఆమెను కుటుంబ సభ్యులు గాంధీ ఆస్పత్రికి అంబులెన్స్‌లో తీసుకువెళుతున్న క్రమంలో సిబ్బంది పరీక్షించి, మహిళకు పల్స్ లేదని చెప్పడంతో కుటుంబ సభ్యులు స్వగ్రామానికి ఆమెను తీసుకువెళ్లి దహన కార్యక్రమాలను నిర్వహించారు.

మహిళ కుమార్తె అశ్విని ఈ నెల 18న ఆపరేషన్ చేసిన రోజే తన తల్లి చనిపోయిందని, అయినా వెంటిలేటర్‌పై ఉంచి, చికిత్స చేస్తున్నామని మభ్యపెట్టి, వైద్యం చేశారని సూరారం పోలీస్‌స్టేషన్‌లో ఆస్పత్రిపై ఫిర్యాదు చేసింది. దాంతోపాటు మల్లారెడ్డి ఆస్పత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకొని తమ కుటుంబానికి తగిన న్యాయం చేయాలని ఆమె ఫిర్యాదులో పేర్కొంది.

ఈ విషయంపై సీఐ భరత్ కుమార్ మాట్లాడుతూ ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, తహశీల్దార్, వైద్యుల సమక్షంలో పూడ్చిన శవానికి పంచనామా, పోస్టుమార్టం నిర్వహించి అనంతరం వచ్చిన నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రెండురోజుల పాటు స్పోర్ట్స్‌ఫెస్ట్

నిజాంపేట్, నవంబరు20(ఆంధ్రజ్యోతి): బాచుపల్లిలోని వీఎన్ఆర్ విజేబీటీ కళాశాలలో రెండురోజుల పాటు జరగనున్న స్పోర్ట్స్‌ఫెస్ట్‌ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సీడీ నాయుడు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ జయాపజయాలకు అతీతంగా క్రీడాస్ఫూర్తితో క్రీడాకారులు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. కళాశాల సంచాలకులు చెన్నకేశరావు మాట్లాడుతూ వ్యక్తిగత క్రమ శిక్షణ ఉంటే చదువుతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించగలరని అన్నారు.


వాలీబాల్ ఆటల్లో మహిళా విద్యార్థులు

పీఎం విశ్వకర్మ యోజన రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

- బీసీ సంక్షేమ శాఖ ఉపసంచాలకుడు ఆశన్న

హైదరాబాద్ సిటీ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): స్వయం ఉపాధి ప్రాతిపదికన అసంఘటిత రంగంలో చేతులు, పనిముట్లతో పనిచేసేవారు ప్రధానమంత్రి విశ్వకర్మయోజన కింద ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని బీసీ సంక్షేమశాఖ ఉపసంచాలకులు జి.ఆశన్న తెలిపారు.

బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బీసీ కులసంఘాలు, ఎన్జీఓలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవృత్తి, చేతివృత్తి, పనిముట్ల వృత్తిదారుల నుంచి కేంద్ర ప్రభుత్వం పీఎం విశ్వకర్మ యోజన పథకం కింద ఆర్థికసాయం అందించేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు కోరుతుందని తెలిపారు. ఈ పథకం కింద లక్ష రూపాయల రుణాన్ని ఐదు శాతం వడ్డీపై ఇస్తుందని, దరఖాస్తు చేసుకున్న వారికి శిక్షణనివ్వడం, ఆ సమయంలో స్టయిఫండ్‌తో పాటు సర్టిఫికెట్ ప్రదానం చేస్తామని తెలిపారు. లక్ష రూపాయల రుణం 18 నెలల్లో తిరిగి చెల్లించిన వారికి మరలా రూ.2 లక్షల రుణాన్ని మంజూరు చేస్తారని ఆయన తెలిపారు. దరఖాస్తుదారుడు చేతివృత్తులు, పనిముట్లతో పని చేస్తూ కుటుంబ సంప్రదాయ పద్ధతుల్లో నిమగ్నమైన హస్త కళాకారులు, వృత్తి కళాకారులు పీఎం విశ్వకర్మ పథకానికి అర్హులని, రిజిస్ట్రేషన్ చేసుకునే నాటికి లబ్ధిదారుల వయస్సు కనీసం 18 సంవత్సరాలు ఉండాలని వివరించారు. ఈ పథకం కింద కుటుంబంలో ఒకరికి మాత్రమే రిజిస్ట్రేషన్ పరిమితమని, అర్హత కలిగిన కుల వృత్తులవారు కామన్ సర్వీస్ సెంటర్‌కు వెళ్లి https://pmvishwakarma. gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సర్వే ఆఫీసర్ వి.శ్రీరామ్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఇలియజ్ అహ్మద్, జిల్లా సహాయ అభివృద్ధి అధికారులు టీ.నరసింహులు, డి కృష్ణమాచారి వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమశాఖ ఉపసంచాలకులు ఆశన్న

కుత్బుల్లాపూర్‌లో నీటి అక్రమ దందా



నీటిని నింపుకుంటున్న ట్యాంకర్లు

కుత్బుల్లాపూర్, నవంబరు20(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మంచి నీటి ట్యాంకర్లు పక్కదారి పడుతున్నాయి. బస్తీలు, కాలనీలకు సరఫరా చేయాల్సిన నీటిని కొందరు వాటర్ వర్క్స్ విభాగంలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది అక్రమంగా పరిశ్రమలకు తరలిస్తున్నారు. నివాసాలకు బుక్ అవుతున్న ట్యాంకర్లను అక్రమంగా కంపెనీలకు విక్రయిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారుల నిఘా లోపంతో వాటర్ ట్యాంక్ పాయింట్‌ల వద్ద కొందరు వ్యక్తులు ఇష్టానుసారంగా నీటి వ్యాపారం కొనసాగిస్తున్నారు.

షాపూర్‌నగర్, జీడిమెట్ల వాణి కెమికల్స్ వసంత కెమికల్స్ పాయింట్‌ల వద్ద నీటి వ్యాపారం జోరుగా సాగుతుంది. అంతేకాక ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి సంవత్సరాలు గడుస్తున్నా వాటిని పట్టించుకున్నా వారు లేకుండా పోయారు. మురికి నీటిని ప్రజలకు సరఫరా చేస్తున్నారన్నా విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు నిఘా పెట్టి అక్రమ నీటి దందాను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

1400 కిలోల అల్లం వెల్లుల్లి మిశ్రమం సీజ్

- 50 కిలోల సింథటిక్ రంగులు కూడా
- ఆనంద్‌బాగ్‌లో హోటల్, బేకరీల్లో తనిఖీలు

హైదరాబాద్ సిటీ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మహానగరంలో కల్తీ అల్లం వెల్లుల్లి మిశ్రమం తయారీ జోరుగా సాగుతోంది. పరిమిత స్థాయిలో అల్లం వెల్లుల్లి వాడుతూ.. సింథటిక్ రంగులు, సిట్రిక్ యాసిడ్, ఇతరత్రా పదార్థాలు మిశ్రమంలో కలుపుతున్నారు. కాటేదాన్‌లో తెలంగాణ కమిషనర్ ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీలు నిర్వహించింది. అక్కడి ఎస్‌కేఆర్ ఫుడ్ ప్రొడక్ట్స్ సంస్థలో 1000 కిలోలు, ఉమాని ఫుడ్స్ ఇంటర్నేషనల్‌లోనూ 400 కిలో ప్యాకేజ్డ్ కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్, రంగు వచ్చేలా ఈ మిశ్రమంలో కలిపేందుకు ఉంచిన 50 కిలోల సింథటిక్(టార్ట్రజైన్) రంగులనూ స్వాధీనం చేసుకున్నారు. మిశ్రమం తయారు చేస్తోన్న కేంద్రాల్లో పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని, గ్రైండింగ్, వాష్ ఏరియా వద్ద నీటి నిల్వలు, తయారీ, స్టోరేజ్‌లో కనీస ప్రమాణాలు పాటించడం లేదని గుర్తించారు. నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపిన అధికారులు.. రెండు తయారీ కేంద్రాలను సీజ్ చేశారు. అనుమతులు రద్దు చేశామని, చట్ట ప్రకారం తదుపరి చర్యలుంటాయని పేర్కొన్నారు.

ఆనంద్‌బాగ్‌లో..

జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఆధ్వర్యంలో బుధవారం ఆనంద్‌బాగ్‌లోని మురుగన్ హోటల్, కాకతీయనగర్‌లోని శ్రీ తిరుమల బేకరీలో జీహెచ్ఎంసీ అధికారులు తనిఖీ చేశారు. హోటల్, బేకరీలో అపరిశుభ్ర వాతావరణం ఉందని గుర్తించి.. జీహెచ్ఎంసీ యాక్ట్ 1955 ప్రకారం ట్రయల్ కేసులు నమోదు చేశారు.


అధికారులు సీజ్ చేసిన అల్లం వెల్లుల్లి మిశ్రమం

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

దుండిగల్, నవంబరు20(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ డీ.పోచంపల్లిలో ఉన్న అడ్జిమెంట్ ది గ్లోబల్ పాఠశాలలో వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరస్పాండెంట్ బొంగునూరి హన్మంత్‌రెడ్డి డైరెక్టర్ స్వప్న, ప్రిన్సిపల్ జస్సీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు శారీరక, మానసిక ఆనందాన్ని ఇస్తాయన్నారు.


క్రీడల్లో పాల్గొన్న చిన్నారులు

మృత్యు ఘంటికలు మోగిస్తున్న జీడిమెట్ల కెమికల్ కంపెనీలు

- అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు
- కార్మికుల మృతితో రోడ్డున పడుతున్న కుటుంబాలు
- తూతూమంత్రంగా ఆర్థికసాయం అందిస్తున్న యాజమాన్యాలు

జీడిమెట్ల, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడలోని కెమికల్ కంపెనీలు మృత్యు ఘంటికలు మోగిస్తున్నాయి. కంపెనీ యాజమాన్యాల నిర్లక్ష్యం, ధన దాహంతో కార్మికుల నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. పొట్టకూటి కోసం కంపెనీల్లో కార్మికులుగా చేరుతున్న వారు కంపెనీలలో జరుగుతున్న భారీ ప్రమాదాల్లో అర్ధాంతరంగా ప్రాణాలు కోల్పోతున్నారు.

ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు తూతూ మంత్రంగా ఆర్థికసాయం చేసి యాజమాన్యాలు చేతులు దులుపుకుంటున్నాయి. ప్రమాదాలను అరికట్టడానికి చర్యలు తీసుకోవాల్సిన ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు యాజమాన్యాల అడుగులకు మడుగులొత్తుతున్నారు. అంతేకాక సంబంధిత స్టేషన్ల పరిధిలోని పోలీసులు నామమాత్రంగా కేసులు నమోదు చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా జీడిమెట్ల పారిశ్రామికవాడలోని కంపెనీలలో జరుగుతున్న ప్రమాదాలను పరిశీలిస్తే వీటన్నింటికీ కారణం కంపెనీ యాజమాన్యాలు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కారాణమని తెలుస్తుంది. జీడిమెట్ల పారిశ్రామికవాడలో దాదాపు 80 కెమికల్ కంపెనీలు ఉన్నాయి. వీటిలో ఫార్మా, ఫార్ములేషన్, బల్క్‌డ్రగ్ కంపెనీలు, డిస్టిలేషన్ యూనిట్‌లు ఉన్నాయి. ఈ పరిశ్రమల్లోని రియాక్టర్ల వద్ద పనిచేయడానికి అనుభవం గల వ్యక్తులను నియమించాలి. అయితే వీరికి ఎక్కువ జీతాలు ఇవ్వాల్సి రావడంతో కంపెనీ యాజమాన్యాలు అనుభవం లేని కాంట్రాక్టు లేబర్‌ను నియమించుకుంటున్నారు. వీరిని రియాక్టర్ల వద్ద పెట్టడం మూలంగా కొన్నిసార్లు రియాక్టర్‌ల టెంపరేచర్‌ను కంట్రోల్ చేయడంలో విఫలమవుతున్నారు. ఫలితంగా రియాక్టర్‌లు పేలిపోయి భారీ ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో దుర్గా ఇండస్ట్రీస్, నాసెన్స్ పరిశ్రమ, శ్రీధర్ కెమికల్స్, ఏఆర్ లైఫ్ సైన్సెస్, మ్యాట్రిక్స్ అరోరా కెమికల్స్ వంటి పరిశ్రమలలో సంభవించిన భారీ అగ్ని ప్రమాదాలలో ఎంతోమంది కార్మికులు ప్రాణాలను కోల్పోయారు. వీరి ప్రాణాలకు వెలకట్టి కంపెనీ యాజమాన్యాలు చేతులు దులుపుకున్నాయే గాని, వారి కుటుంబాలకు ఎలాంటి సహకారాన్ని అందించలేదనేది కార్మికుల కుటుంబాల వాదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు శూన్యం

పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి సూచనలు, చర్యలు చేపట్టాల్సిన ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులు జీడిమెట్ల పారిశ్రామికవాడలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. గతంలో సరాసరి కంపెనీలకు వెళ్లి చర్యలు తీసుకునే అధికారం వీరికి ఉండేది. రాను రాను ఈ అధికారాలను ప్రభుత్వం కుదించడంతో వీరు అనుమతులు తీసుకుని కంపెనీల్లోకి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొనడంతో, కంపెనీ యాజమాన్యాలకు ఇది వరంగా మారింది.

అదేవిధంగా కెమికల్ కంపెనీల్లో అనుమతి లేని డ్రగ్స్‌ను పరిమితికి మించి ఉత్పత్తి చేస్తుండటంతో రియాక్టర్ల వద్ద ఎక్కువ శాతం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

వీటిపై పీసీబీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కంపెనీ యాజామాన్యాలు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. తాజాగా బుధవారం అరోరా కెమికల్స్‌లో జరిగిన రియాక్టర్ పేలుడు ఘటన కూడా ఇదే తరహాలో జరిగింది. ఓ కార్మికుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, ముగ్గురు ఆసుపత్రిలో ప్రాణాపాయస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. దీనంటికి అధికారులు, కంపెనీ యాజమాన్యాలు బాధ్యత వహించాలని, ప్రభుత్వం ఇప్పటికైనా కెమికల్ కంపెనీలలో జరుగుతున్న ప్రమాదాల నివారణకు పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని కార్మికుల కుటుంబాలు వేడుకుంటున్నాయి.